CITY
DECCAN CHRONICLE | HYDERABAD | FRIDAY | 4 JULY 2025

# TSCHE chief pushes for multidisciplinary approach

RACHEL DAMMALA | DC
HYDERABAD, JULY 3

**HE URGED** institutions to revisit course structures in the spirit of the National Education Policy, which he said reflects global transformations and rapid technological shifts.

A multidisciplinary approach is no longer optional but essential to prepare students for an increasingly complex world, Telangana State Council of Higher Education (TSCHE) chairman Prof. Balakista Reddy said on Wednesday. He called for urgent curriculum reform to align higher education with contemporary realities.

"Problems today don't come neatly packaged within the boundaries of a single subject," he noted. "Students need to be trained to think across disciplines to lead meaningful, successful lives."

He urged institutions to revisit course structures in the spirit of the National Education Policy (NEP), which he said reflects global transformations and rapid technological shifts. Prof. Reddy was speaking at the valedictory session of a two-day national conference on Multi-Disciplinary Dialogue and Discourse in Arts and Social Sciences, organised by the Arts College, Osmania University.

Drawing from his own academic experience, he said interdisciplinary teaching methods had already shown positive outcomes in institutions he had worked with. The conference, the first of its kind in its multidisciplinary scope at the college, saw participation from over 600 delegates. Principal Prof. C. Kaseem noted that 19 of the 20 invited national experts presented papers.

"This kind of exposure, where students get to hear ideas beyond their core subjects, is not common, but it's essential," he explained. Prof. B. Sudhakar Reddy, director, ICSSR, who attended as guest of honour, said forums like these not only elevate academic standards but also sharpen students' perspectives. He assured continued support from ICSSR through research grants and project funding. Prof. Syed Talat Sultana, dean of arts, Osmania University, described the conference as a transformative experience for students. "It's opened up new ways of thinking. I hope we can have more such opportunities in the future," she said.

Dr Sangeetha Bhamidipati, one of the speakers, remarked, "When students begin to see how everything connects, that's when education truly comes alive."

The event featured speakers including Prof. Sushant Kumar Mishra, Prof. Adapa Satyanarayana, Prof. G. Srinivas Reddy, Prof. Ramesh, Prof. Shailendra, Dr Grace Sunitha, Dr Sudarshan Pasupuleti and others, covering subjects such as history, literature, sociology, development studies and public policy. The conference drew active participation from deans, vice principals, faculty, non-teaching staff and students across departments.

ఈనాడు శుక్రవారం జులై 4, 2025

# ఇంజినీరింగ్ కళాశాలలకు చుక్కెదురు

- సీట్ల పెంపు... కోర్సుల విలీనం నిర్ణయం ప్రభుత్వానిదే
- కాలేజీల అప్పీళ్లను కొట్టివేసిన హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: ప్రైవేటు ఇంజినీరింగ్/ఇతర కాలేజీల్లో సీట్ల పెంపుతో పాటు కోర్సుల విలీనంపై ఇంజినీరింగ్ కళాశాలలకు హైకోర్టులో గురువారం చుక్కెదురైంది. సీట్ల పెంపు, కోర్సుల విలీనంపై నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వానిదేంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది. సీట్ల పెంపు, కోర్సుల విలీనానికి కాలేజీలు చేసుకున్న అభ్యర్థనను ప్రభుత్వం తిరస్కరించడం సబబేనని తేల్చి చెప్పింది. 2024 నుంచి ప్రైవేటు కాలేజీలు ఇదే అంశంపై కోర్టును ఆశ్రయిస్తుండగా మూడోసారీ సింగిల్ జడ్జి కొట్టివేయడంతో కాలేజీలు అప్పీలు దాఖలు చేశాయి. ఏఐసీటీఈ, జేఎన్‌టీయూ ఆమోదం మేరకు సీట్ల పెంపు, కోర్సుల విలీనానికి ప్రభుత్వం అనుమతించకుండా వాటి దరఖాస్తులను తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ ఎంజీఆర్, సీఎంఆర్, కేఎంఆర్, మల్లారెడ్డి, మర్రి ఎడ్యుకేషనల్ సొసైటీ, మారుతి సహా పలు కళాశాలలు దాఖలు చేసిన పిటిషన్‌లను గత మే నెలలో సింగిల్ జడ్జి కొట్టివేయగా అప్పీళ్లు దాఖలు చేశాయి. వీటిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టి అప్పీళ్లను కొట్టివేస్తూ



ఉత్తర్వులిచ్చింది. ప్రతిపక్ష నేతలకు చెందినందున సీట్ల పెంపునకు నిరాకరిస్తోందని కాలేజీల తరపు సీనియర్ న్యాయవాదులు ఎస్. నిరంజన్‌రెడ్డి, డి. ప్రకాశ్‌రెడ్డిలు తెలిపారు. ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ ఎ. సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అధ్యయనం చేసి సీట్ల పెంపును మంజూరు చేస్తామన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కారణాలతో సహా దరఖాస్తులను తిరస్కరించామన్నారు. ఇందులో రాజకీయ కక్ష అన్నదానికి ఆస్కారమే లేదన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం కళాశాలల పిటిషన్‌లను కొట్టివేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సమర్థించింది.

# మంచి కళాశాలలకు త్వరగా ఫీజు రీయింబర్స్‌మెంట్!

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో నాణ్యమైన విద్య అందిస్తూ, ఉత్తమ ప్రమాణాలను పాటించే ఇంజినీరింగ్, ఇతర కళాశాలలను ప్రోత్సహించాలని, ఆయా కళాశాలలకు గ్రీన్ ఛానల్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను చెల్లించాలని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడినట్లు సమాచారం. ఇంజినీరింగ్ విద్య, బీటెక్ సీట్ల ఖరారుపై బుధవారం రాత్రి విద్యాశాఖ అధికారులతో రెండు గంటలకుపైగా ఆయన సమీక్షించారు. విద్యార్థుల నుంచి డొనేషన్లు తీసుకోకుండా..మెరిట్ ఆధారంగా సీట్లు ఇస్తూ.. సిబ్బందికి నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లిస్తున్న ఓ పాత ఇంజినీరింగ్ కళాశాల పేరును ప్రస్తావించిన సీఎం. .అలాంటి వాటికి త్వరగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించేలా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేస్తామని చెప్పినట్లు తెలిసింది. మంచి కళాశాలలను ప్రోత్సహిస్తూనే..ఇష్టారాజ్యంగా వ్యవహరించే కళాశాలలకు కళ్లెం వేయాల్సిన అవసరం ఉందని సీఎం వ్యాఖ్యానించినట్లు సమాచారం.

# మూడు ఇంజినీరింగ్ 'ఆఫ్ క్యాంపస్'లకు అనుమతి!

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో తొలిసారిగా మూడు ఇంజినీరింగ్ కళాశాలలకు ప్రభుత్వం ఆఫ్ క్యాంపస్‌లకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా 2023-24 విద్యా సంవత్సరం వరకు ప్రైవేట్, డీమ్డ్ వర్సిటీలకు మాత్రమే ఆఫ్ క్యాంపస్‌లు ఏర్పాటు చేసుకొనే అవకాశం ఉంది. గత విద్యా సంవత్సరం(2024-25) ఇంజినీరింగ్ కళాశాలలు కూడా ఆఫ్ క్యాంపస్‌లు పెట్టుకునే వెసులుబాటు రావడంతో.. రాష్ట్రంనుంచి అయిదారు కళాశాలలు దరఖాస్తు చేసుకోగా ఏఐసీటీఈ అనుమతి ఇచ్చింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. తాజాగా మూడింటికి అనుమతివ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దాంతో హైదరాబాద్‌లోని బాచు[illegible] తదితర ప్రాంతాల్లో అవి ఏర్పాటు కానున్నాయి.

శుక్రవారం | హైదరాబాద్
04.07.2025
www.v6velugu.com
ప్రభాత
వెలుగు

# సర్కారు కాలేజీల్లో ఇంటర్ చదివినోళ్లకు ఫ్రీ ఇంజినీరింగ్ సీటు

- ఎప్ సెట్ లో ర్యాంకు ఎంతొచ్చినా మొత్తం ఫీజు రీయింబర్స్ మెంట్
- గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో చదివిన వారికీ వర్తింపు
- రూ.2 లక్షల లోపు ఇన్ కమ్ ఉంటే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ స్టూడెంట్లకు పూర్తి ఫీజు
- 6న ఎప్ సెట్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ మొదలు
- ఇవ్వాలో, రేపో బీటెక్ ఫస్టియర్ సీట్ల వివరాలు వెల్లడి



**హైదరాబాద్, వెలుగు:** సర్కారు ఇంటర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులకు ఫ్రీ ఇంజినీరింగ్ సీటు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నది. టీజీఈఏపీసెట్ లో ఎంత ర్యాంకు వచ్చినా ఇంజినీరింగ్ చదువులకు పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తోంది. తద్వారా పేద విద్యార్థులు మంచి కాలేజీలో చదువుకునే అవకాశం లభిస్తోంది. కాగా, ఇప్పటికే ఎప్ సెట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా.. ఈ నెల 6 నుంచి వెబ్ ఆప్షన్ల ప్రక్రియ మొదలు కానున్నది. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఫీజు రీయింబర్స్ మెంట్ స్కీము తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఇప్పటిదాకా అది కంటిన్యూ అవుతోంది. 2025-26 విద్యా సంవత్సరంలో బీటెక్ ఫస్టియర్ లో ప్రవేశాల కోసం గతనెల 28న అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. గురువారం నాటికి 88,802 మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకోగా.. 40 వేల మందికి పైగా వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయింది. ఈ క్రమంలోనే ఆదివారం నుంచి వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. అయితే, ఈ ఏడాది బీటెక్ లో ఫీజుల పెంపు లేకపోవడం విద్యార్థులకు, పేరెంట్స్ కు పెద్ద ఊరటనే. కాగా, బీసీ, ఓసీ విద్యార్థులకు మాత్రం ఎప్ సెట్ లో పదివేల ర్యాంకు లోపు వచ్చిన వారికి మాత్రమే వందశాతం ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వనున్నది. ఆ తర్వాతి ర్యాంకర్లకు కాలేజీలో ఎంత ఫీజు ఉన్నా.. ప్రభుత్వం మినిమమ్ ఫీజు రూ.35వేలు చెల్లించనుండగా, మిగిలిన మొత్తాన్ని విద్యార్థులే చెల్లించాల్సి ఉంటుంది. అయితే, వీళ్లంతా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది. కుటుంబ వార్షికాదాయం ప్రభుత్వం నిర్ణయించిన స్థాయికి మించి ఉంటే ఫీజు రీయింబర్స్మెంట్ వారికి రాదు. మొత్తం ఫీజును విద్యార్థులే కట్టాల్సి ఉంటుంది.

**త్వరలో సీట్లపై క్లారిటీ..**

గత నెల 30న ఏఐసీటీఈ నుంచి రాష్ట్రంలో అనుమతి పొందిన ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల లిస్టు వచ్చింది. 153 కాలేజీలకు అనుమతి రాగా.. వాటిలో సుమారు 1.30 లక్షల సీట్లకు పర్మిషన్ ఇచ్చింది. వీటిపై జేఎన్టీయూ సహా ఇతర వర్సిటీలు కాలేజీల్లోని వసతులపై మూడు రోజులుగా మేనేజ్మెంట్లతో సమావేశమవుతున్నాయి. ఆయా కాలేజీల్లో ఎన్ని సీట్లకు అనుమతించాలనే దానిపై చర్చిస్తున్నారు. ఈ నెల 6 నుంచి వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఇవ్వాలో, రేపో కాలేజీల్లోని సీట్లపై స్పష్టత రానున్నది. ఈ ఏడాది కోర్ సీట్లను తగ్గించకుండా, కొత్తగా అడిగితే పర్మిషన్ ఇవ్వనున్నారు. మరోపక్క కంప్యూటర్ సైన్స్ సీట్లపైనా సాధ్యమైనన్ని తక్కువగా పెంచే అవకాశం ఉంది.

## ఇంజనీరింగ్ కాలేజీల అప్పీళ్లను కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్, వెలుగు:** ప్రైవేటు ఇంజనీరింగ్/ఇతర కాలేజీల్లో సీట్ల పెంపును తిరస్కరిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ కాలేజీలు దాఖలు చేసిన అప్పీళ్లను గురువారం హైకోర్టు కొట్టివేసింది. సీట్ల పెంపు, కోర్సుల విలీనానికి కాలేజీలు చేసుకున్న అభ్యర్థనకు ప్రభుత్వ తిరస్కరణ సబబేనంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఏఐసీటీఈ, జేఎన్టీయూ ఆమోదం మేరకు సీట్ల పెంపు, కోర్సుల విలీనానికి ప్రభుత్వం అనుమతించకుండా వాటి దరఖాస్తులను తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ ఎంజీఆర్, సీఎంఆర్, కెఎంఆర్, మల్లారెడ్డి, మర్రి ఎడ్యుకేషనల్ సొసైటీ, మారుతి తదితర పలు కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లను గత మేలో సింగిల్ జడ్జి కొట్టివేయగా అవి అప్పీళ్లు దాఖలు చేశాయి. వీటిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టి అప్పీళ్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.